నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
సోమవారం | సెప్టెంబర్ 11, 2023 | www.navatelangana.com

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-బోధన్

ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమెర్ ఆధ్వర్యంలో ఆదివారం బోధన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా ప్రారంభమయ్యింది. 10వ తేది నుంచి 26వ తేది వరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్లాట్ బుకింగ్ చేయబడుతుందని నిర్వాహకులు తెలిపారు. బోధన్ నియోజకవర్గంలోని 18-30 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరావు దేశాయ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, మండల అధ్యక్షులు నర్సన్న, ఫ్లోర్‌లీడర్ గంగారాం, బుద్దే రాజేశ్వర్, జావీద్, బీఆర్ఎస్ నాయకులు నక్క లింగారెడ్డి, ఎంపీటీసీ శివ, నాయకులు లోకం శ్రీనివాస్, శంకర్ గౌడ్, రవిశంకర్‌గౌడ్, మహ్మద్ షైక్, ప్రవీణ్ జాదవ్, జుబైర్, షైక్ ఆసీమ్, సూర్య వెంకటేష్, వెంకట్ ముాకీత్, రాందాస్, ప్రవీణ్, శ్రీకాంత్, గడ్డం శ్రీను, పోల్కా నర్సింలు, కత్తుల శంకర్, శివ, బస్వంత్ రావ్, నరేష్ పాల్గొన్నారు.

స్వగ్రామానికి చేరిన గల్ఫ్ కార్మికుడి మృతదేహం

నవతెలంగాణ-రామారెడ్డి



మండలంలోని గిద్దె గ్రామానికి చెందిన పల్లెల స్వామి బెహరన్ దేశంలో గత వారం రోజుల క్రితం ఆత్మహత్య చేసుకోగా.. ఆదివారం స్వగ్రామానికి మృతదేహం చేరుకుంది. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో పాటు బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. గల్ఫ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శవాన్ని ఇంటికి చేరవేసినట్లు గల్ఫ్ సంక్షేమ సంఘం ప్రతినిధులు తెలిపారు.

ఏండ్లుగా ఇంచార్జే

నిజాంసాగర్‌కు లేని పర్మినెంట్ ఎంఈఓ

నిజాంసాగర్ మండలంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీనికి ప్రధాన కారణం పర్మినెంట్ ఎంఈఓ లేకపోవడమేనని తెలుస్తోంది. మండలానికి ఓ స్కూల్ ప్రధానోపాధ్యాయుడే.. నిజాంసాగర్ మండలంతో పాటు మరో రెండు మండలాలకు ఇంచార్జి ఎంఈవోగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రధానోపాధ్యాయుడికే.. అదనపు బాధ్యతలు (ఇంచార్జి ఎంఈవో)గా అప్పగించడంతో తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నాడు. తద్వారా పాఠశాలల పర్యవేక్షణ కరువవుతోంది. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఆవేదన వ్యక్తమవుతోంది.

- ఉపాధ్యాయుడే.. మూడు మండలాలకూ ఇంచార్జి..
- అదనపు బాధ్యతలతో తీవ్రమైన ఒత్తిడి
- పాఠశాలల పర్యవేక్షణ కరువు
- విద్యా వ్యవస్థ అస్తవ్యస్థం
- నాణ్యమైన విద్య అందడం లేదని తల్లిదండ్రుల ఆవేదన

నవతెలంగాణ-నిజాంసాగర్

నిజాంసాగర్ మండల వ్యాప్తంగా మొత్తం 26 గ్రామాలున్నాయి. ఈ గ్రామాల పరిధిలో ప్రైమరీ పాఠశాలలు 39 ఉండగా, ఉన్నత పాఠశాలలు 9 ఉన్నాయి. అయితే మండలానికి పూర్తిస్థాయి ఎంఈవో లేకపోవడంతో పాఠశాలల పర్యవేక్షణ, పరిశీలన కరువవుతోంది. పిట్లం మండలంలోని చిల్లర్గి ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ప్రధానోపాధ్యాయుడికే నిజాంసాగర్ మండలంతో పాటు పిట్లం, పెద్దకొడపగల్ మండలాలకు ఇంచార్జి ఎంఈవోగా బాధ్యతలు అప్పజెప్పడంతో తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు. ఎప్పుడు ఎక్కడ విధులు నిర్వర్తించాలో తెలియక సతమతమవుతున్నారు.

విధులు ఇవీ..

మండల విద్యాధికారి నిత్యం పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేయాలి. ఆ పాఠశాలల్లో ఉపాధ్యాయుల విధులు ఎలా నిర్వర్తిస్తున్నారు?, సమయపాలన పాటిస్తున్నారా? లేదా?, విద్యార్థులకు బోధించే పాఠాలు అర్థమవుతున్నాయా? లేదా?, మధ్యాహ్న భోజనం నాణ్యమైనది అందుతుందా? లేదా? అనేవి పరిశీలించాలి. అలాగే ఉపాధ్యాయుల సామార్థ్యాలను మెరుగు పరిచేందుకు సమావేశాలు, సెమినార్లు, వర్క్‌షాపులు నిర్వహించాల్సి ఉంటుంది. ప్రతి నెలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఏర్పాటు చేయాలి. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో విద్య నాణ్యతను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇవే కాకుండా మరెన్నో వివిధ కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుంది. అయితే మండలానికి రెగ్యులర్ ఎంఈవో లేకపోవడంతో మండలంలో విద్యావ్యవస్థ గాడితప్పుతోంది. పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయానికి రాకపోవడం, సరిగా విద్యను బోధించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. అలాగే పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కూడా నాణ్యమైనది అందించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

2018 వరకు పర్మినెంట్ ఎంఈవో ఉన్న నిజాంసాగర్ మండలానికి అప్పటి నుంచి ఇంచార్జి ఎంఈఓతోటే నెట్టుకొస్తున్నారు. ఒక్క నిజాంసాగర్‌కు మాత్రమే ఇంచార్జి ఎంఈవో కాకుండా మరో రెండు మండలాలకూ బాధ్యతలు అప్పగించడంతో ఎక్కడా పూర్తిస్థాయిలో విధులు నిర్వహించాలో తెలియక ఇబ్బంది పడుతున్నారు. అలాగే మండలంలో కొందరు ప్రధానోపాధ్యాయులకు సైతం రెండు లేదా మూడు పాఠశాలలకు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు ఉన్నాయి. దీనివల్ల పాఠశాలలో ఉండే ప్రధానోపాధ్యాయుడు మూడు పాఠశాలలకు తిరగడం వల్ల ఏ ఒక్క పాఠశాల మీద కూడా సరిగ్గా పర్యవేక్షణ చేయలేకపోతున్నామని కొందరు ప్రధానోపాధ్యాయులు నవతెలంగాణతో తెలిపారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి మండలానికి రెగ్యులర్ ఎంఈవోను నియమించాలని మండల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



వర్షంలోనూ సమ్మె

నవతెలంగాణ-బోధన్



బోనాలతో తరలిన ఉద్యోగులు.. అమ్మవారి, పోతరాజు విన్యాసాలు

తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గత 10 రోజులుగా జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేపడుతున్నారు. అందులో భాగంగా ఆదివారం సమగ్ర శిక్ష ఉద్యోగులు బోనాలతో ర్యాలీగా తరలివెళ్లి పెద్దమ్మ ఆలయంలో బోనాలు సమర్పించి సీఎం కేసీఆర్ తమ సమస్యలను పరిష్కరించాలని మొక్కుకున్నారు. ధర్నాచౌక్ నుంచి ఉద్యోగులు బోనాలు ఎత్తుకుని వెళ్లారు. కేజీబీవీ ఉద్యోగి వరలక్ష్మి అమ్మవారి వేషధారణలో, గంగాధర్ పోతరాజు వేషధారణలో దారి పొడవునా విన్యాసాలు చేస్తూ అలరించారు. అనంతరం ధర్నాచౌక్‌లో అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా సమ్మెకు సంఘీభావం తెలిపిన డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సత్యానంద్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితిలో కూడా ప్రలోభాలకు లొంగకుండా సమస్య పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగించాలన్నారు. కష్టాలు సహజమని, వాటికి భయపడవద్దని తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. వర్షం వచ్చిన కూడా సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె కొనసాగించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు దిలీప్, కార్యదర్శి రాజు, ముఖ్య నాయకులు విజయ్, బాబు, యూసుఫ్, రేఖ, కవిత, స్వర్ణలత, విజయ, పీటీఐల ప్రతినిధి లక్ష్మణ్, సంతోష్, రాము, ఇతర విభాగాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడు విజయ్ కుమార్ గౌడ్ మృతి

నవతెలంగాణ-ఎడపల్లి



మండలంలోని మంగళ్‌పాడ్ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు విజయకుమార్ గౌడ్ (63) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. రెండు రోజుల నుంచి విజయకుమార్ గౌడ్‌కు బీపి తక్కువ కావడంతోపాటు ఆరోగ్యం సహకరించకపోవడంతో ఆయన ఆకస్మికంగా మృతి చెందినట్లు మంగల్‌పాడ్ గ్రామస్తులు తెలిపారు.

విజయ్ కుమార్ గౌడ్ సుదీర్ఘంగా 33 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తి చేపట్టి ఎందరో విద్యార్థులను ఉద్యోగులకు సన్నద్ధం చేసిన ఘనత ఆయనది. మంగళ్‌పహాడ్, ఎడపల్లి, వడ్డేపల్లి, కుర్నపల్లి అలాగే ఎడపల్లి మండలంలోని ఆయా ప్రాథమిక పాఠశాలలో ఆయన ఉపాధ్యాయుడిగా అంకితభావంతో విధులు నిర్వహించారు. అలాగే బోధన్, రెంజల్ మండలాలలోని పలు గ్రామాలలో విజయకుమార్ గౌడ్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించారు. సుమారు ఐదు సంవత్సరాల క్రితం ఉపాధ్యాయ వృత్తి నుంచి విరమణ పొందారు.

విజయ్‌కుమార్ మృతి బాధాకరం : పీఆర్టీయూ

విశ్రాంత ఉపాధ్యాయుడు విజయ్ కుమార్ గౌడ్ మృతి చాలా బాధాకరమని ఎడపల్లి పీఆర్‌టీయూ (టీఎస్) శాఖ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. విజయ్ కుమార్ గౌడ్ ఎడపల్లి మండలంలో ఉపాధ్యాయునిగా పనిచేసినప్పుడు తోటి ఉపాధ్యాయులతో స్నేహపూర్వకంగా ఉండేవారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఆటోను ఢీకొన్న లారీ

అక్కడిక్కడే ఒకరు మృతి.. గ్రామస్తుల రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు, మృతుడి బంధువులు.. (ఇన్‌సెట్లో) గంగారాం మృతదేహం



నవతెలంగాణ-వర్ని

ఆగి ఉన్న ఆటోను లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని బెల్యానాయక్ తండా వద్ద చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల ప్రకారం.. బెల్యా నాయక్ తండాకు చెందిన మెగావత్ గంగారం (52) మక్క కంకులను ఇతర ప్రాంతానికి తీసుకు వెళ్లేందుకు ఆటోను రోడ్డు పక్కన ఆపి ఉంచాడు. వెళ్లేందుకు సిద్ధమవుతూ గంగారం ఆటోలోనే ఉన్నాడు. అదే సమయంలో వెనుక వైపు నుంచి లారీ వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో గంగారం అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని కుటుంబీకులు కూడా అదే ఆటోలో ఉండటంతో వారికి తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. గంగారాం కూతురు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.

గ్రామస్తుల రాస్తారోకో..

అతివేగంగా, ఇష్టారాజ్యాంగ లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో లారీలు నడుపుతున్నారని దాంతోనే నిండు ప్రాణాలు పోయాయని, లారీ యజమానిపైన కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు రాస్తారోకో చేపట్టారు. పోలీసులు అక్కడికి చేరుకుని గ్రామస్తులను మెప్పించే ప్రయత్నం చేయగా 'పోలీసులు.. డౌన్‌డౌన్' అంటూ నినాదాలు చేశారు. గంగారం కుటుంబానికి న్యాయం జరిగే వరకు రాస్తారోకోను విరమించబోమని గ్రామస్తులు బైఠాయించారు. సీఐ జైశ్‌రెడ్డి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు శాంతించారు. రేషన్ బియ్యంతో నిండి ఉన్న లారీపై విచారణ జరిపి లారీలో ఉన్న రేషన్ బియ్యం గురించి రెవెన్యూ అధికారులతో మాట్లాడి కేసు నమోదు చేస్తామని సీఐ జేయాష్ రెడ్డి తెలిపారు.

ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

నవతెలంగాణ-కంఠేశ్వర్



విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఐలమ్మ స్ఫూర్తిగా ఫ్యూడల్ భావజాలానికి వ్యతిరేకంగా ప్రజా పోరాటం నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు పిలుపునిచ్చారు. ఆదివారం చిట్యాల ఐలమ్మ 38వ వర్థంతి సందర్భంగా వినాయక్‌నగర్‌లోని ఐలమ్మ విగ్రహానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ పక్షాన నివాళులు అర్పించారు. అనంతరం రమేష్ బాబు మాట్లాడుతూ.. చిట్యాల ఐలమ్మ అప్పటి నిజాం నవాబు పరిపాలన కాలంలో దొరలు భూస్వాముల ఆగడాలకు అడ్డు అదుపు లేని సమయంలో ప్రజల చేత వెట్టిచాకిరీ చేయించు కుంటూ చిన్న సన్నకారు రైతులు పండించిన పంటల్లో అత్యధిక భాగం పన్నుల రూపంలో వసూలు చేయటాన్ని వ్యతిరేకిస్తూ దున్నేవాడికే భూమి కావాలని భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో సంఘం ఏర్పాటు చేసి పోరాడుతున్న కాలంలో పాలకుర్తి ఏరియాలో చిట్యాల ఐలమ్మ తన కుటుంబ సభ్యుల చేత పొలంలో పండించిన పంటను విసునూరి రామచంద్రారెడ్డి అనే దొర వారి పండించిన పంటను తరలించడానికి ప్రయత్నించిన సందర్భంలో వారిని ఎదిరించి తరిమికొట్టి తన పంటను తాను కాపాడుకోవడమే కాక ప్రజల్లో ఒక విశ్వాసాన్ని చైతన్యాన్ని పెంచిందన్నారు. ఆ సందర్భంలో పెద్ద ఎత్తున ప్రజలు దొరల అరాచకానికి వ్యతిరేకంగా సంఘం ద్వారా వారు బలోపేతం అయ్యారని తెలిపారు. తనకు జరిగిన అవమానాన్ని భరించలేక విసునూరి రామచంద్రారెడ్డి చాకలి ఐలమ్మని నిర్మూలించడానికి ప్రయత్నం చేసి హత్య చేశారని వివరించారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో తెలంగాణ వ్యాప్తంగా అనేకమంది భూస్వాములు ఆగడాలకు వ్యతిరేకంగా నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున భూమికోసం, భుక్తి కోసం తిరుగుబాటును చేసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అనేక గ్రామాలలో భూ పోరాటాలు నిర్వహించారని తెలిపారు. దాని ద్వారా అనేక గ్రామాలలో లక్షలాది ఎకరాల భూములను పేదలు స్వాధీనం చేసుకున్నారని వివరించారు. కానీ నేటి పాలకులు బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య విద్వేషాలను పెంచి మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజా సమస్యలను పక్కనపెట్టి తమ రాజకీయ ప్రయోజనాల కోసం వైశామ్యాలను పెంచుతున్నారని వీటికి వ్యతిరేకంగా ప్రజలందరూ కుల మతాల కతీతంగా తిప్పికొట్టాలని అన్నారు. చిన్న సన్నకారు రైతుల చేతుల్లో ఉన్న భూములను బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టాలని, చట్టాలను మార్చాలని చూసారని కార్మికుల హక్కులను కాలరాసే విధంగా పోరాడి సాధించుకున్న చట్టాలను కుదించారని కూలీలపైన ఉపాధి హామీ నిధులను తగ్గించి ఉపాధిని హరిస్తున్నారని, ప్రజాధనాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టాలని చూస్తున్నారని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలందరూ కుల మత ప్రాంతాల కతీతంగా ఐక్యంగా పోరాడి ఐలమ్మ స్ఫూర్తిగా తమ హక్కులను కాపాడుకోవాలని ఆయన అన్నారు. అంతకుముందు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతోపాటు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నూర్జహాన్, మల్యాల గోవర్ధన్, జిల్లా కమిటీ సభ్యులు రామ్మోహన్‌రావు, నగర కమిటీ సభ్యులు ద్యారంగుల కృష్ణ, కటారి రాములు, అబ్దుల్, అన్వేష్, నరసయ్య, రహమత్, ఆసిఫ్, సూరి, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గాంధారి : మండల కేంద్రంలో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు సాయిలు మాట్లాడుతూ.. ఐలమ్మ ఆనాడే భూమి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన వీర వనిత అని, దొరలకు వ్యతిరేకంగా పోరాడి తన పంటను తనకే దక్కాలని 'దొర ఏందిరో.. వాడి పెత్తనమేందిరో' అని ప్రజలను చైతన్యం చేసి ఎర్ర జెండా పట్టి దొరలను ఎదిరించింది అని తెలిపారు. ఐలమ్మ స్ఫూర్తిగా కనీసం మనహక్కులకోసం పోరాటాలకు సిద్ధం కావాలని, ఆనాటి నుండి మన పెద్దలు పోరాడి సాధించుకున్న హక్కులను రక్షించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మధు, కిషన్‌రావు, విఠల్ పాల్గొన్నారు.



గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య

నవతెలంగాణ-రామారెడ్డి

గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన రంగంపేట- వడ్లూరు మధ్యలో చోటు చేసుకున్నట్లు రైల్వే ఎస్సై తావు నాయక్ ఆదివారం తెలిపారు. ఉప్పల్వాయి నుండి కామారెడ్డి వస్తున్న గుర్తుతెలియని రైలు కింద, గుర్తుతెలియని వ్యక్తి (35 నుండి 40 సంవత్సరాలు) ఆత్మహత్య చేసుకున్నాడని, ఎవరైనా శవాన్ని గుర్తుపడితే రైల్వే పోలీస్ కామారెడ్డి వారిని సంప్రదించాలని తెలిపారు. 9866416566 నెంబర్‌కు సంప్రదించాలని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

పేకాట స్థావరంపైన టాస్క్‌ఫోర్స్ దాడులు

నవతెలంగాణ-జుక్కల్

మండల కేంద్రంలోని ఓ ప్రయివేట్ వ్యక్తి నిర్వహిస్తున్న పేకాట కేంద్రంపైన కామారెడ్డి జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం రాత్రి ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. పదమూడు మంది పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకోని వారి వద్ద నుంచి రూ.48,050, 11 ఫోన్లు స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పాత్రికేయుడిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మాచారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు మల్లేశం ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మాచారెడ్డి మండల అధ్యక్షులు గణేష్ నాయక్ పరామర్శించారు.



చంద్రబాబు అరెస్టుపై ఆగ్రహం.. ఏపీ సీఎం దిష్టిబొమ్మదహనం

నవతెలంగాణ-బోధన్‌టౌన్



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా సుదీర్ఘ అనుభవమున్న చంద్రబాబు నాయుడుని అక్రమం గా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ బోధన్‌లో ఆదివారం తెలుగుదేశం శ్రేణులు, ఎన్టీఆర్ అభిమాన సంఘాలు, ప్రజాసంఘాలు బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలదండలు వేసి వినతిపత్రాన్ని సమర్పిం చారు. రాజ్యాంగాన్ని కాపాడాలని ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని నినాదాలు చేశారు. చంద్రబాబు అరెస్టుకు బాధ్యత వహించాలంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నాను ఉద్దేశిం చి తెలుగు దేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, సీనియర్ న్యాయవాది సిహెచ్‌వి హనుమంతరావు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు అరెస్టును తీవ్రంగా ఖండిం చారు. అరెస్టు సమయంలో పాటించాల్సిన చట్ట నిబంధనలను పాటించకుండా రాజ్యాం గ విరుద్ధంగా ప్రవర్తించారని విమర్శిం చారు. ఎఫ్ఐఆర్, చార్జిషీట్‌లో నిందితుడిగా పేరు లేనటువంటి చంద్రబా బును అరెస్ట్ చేయటం దురుద్దేశంతో కూడిన చర్యగా, అప్రజా స్వామికంగా అభివర్ణించారు. తక్షణమే చంద్రబాబు నాయుడుని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ అభిమాన సంఘాల అధ్యక్షులు మల్లంపాటి శివ నారాయణ మాట్లా డుతూ..

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండించారు. పార్టీలకు అతీతంగా తాము నిరసన చేస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు నాయు డును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొడాలి రవికుమార్, జిల్లా ఉపా ధ్యక్షులు పావులూరు వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ అభిమాన సంఘాల నాయకులు పళ్లెంపాటి శివనారాయణ, గాంధీ, రంగారావు, శ్రీనివా సరావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాస స్కూల్ హనుమంతరావు, వేములపల్లి రాంబాబు, కొడాలి శ్రీధర్, టిఎస్ఎస్ విద్యార్థి విభాగం పార్లమెంట్ అధ్యక్షులు సచిన్ పటేల్, తెలుగు రైతు పార్లమెంట్ అధ్యక్షులు శ్రీరామ్మూర్తి, నాయకులు ఫసి, భాషా కోటి, సుధాకర్, సత్యనారాయణ ముళ్ళపూడి, బోధన్ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, రెంజల్ మండల అధ్యక్షులు దత్తు కృష్ణ, సాలూర మండల అధ్యక్షులు కర్నాటి రామకృష్ణ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని సఫాయి కార్మికుడి మృతి



నవతెలంగాణ -నవీపేట్

మండల కేంద్రంలోని లింగమయ్య గుట్టకు చెందిన సఫాయి కార్మికుడు గడ్డం ఎల్లయ్య (45) మృతి చెందినట్లు ఎస్సై యాదగిరి గౌడ్ ఆదివారం తెలిపారు. గ్రామపంచాయతీలో సఫాయి కార్మికుడిగా పనిచేసే గడ్డం ఎల్లయ్య స్థానిక రైల్వే గేటు దాటుతుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొంది. గాయపడ్డ ఆయన్ను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడినుండి 108లో జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించగా మృతి చెందినట్లు తెలిపారు. సోదరుడు గడ్డం చందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యువజన సంఘాల సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హాసకొత్తూర్ గ్రామానికి చెందిన వివిధ యువజన సంఘాల సభ్యులు 35మంది ఆదివారం ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే యువతకు, నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని, ముత్యాల సునీల్ కుమార్ ను గెలిపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. వారికి ముత్యాల సునీల్ కుమార్ కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకేట రవి, జిల్లా కిసాన్ కేత్ ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్, మనోహర్ రెడ్డి, బద్దం రవి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు మధుశేఖర్‌కు సన్మానం



దాక్టర్ మధుశేఖర్‌ను సన్మానిస్తున్న క్షత్రియ సమాజ్ సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు, ఇండియన్ ఇనిస్టిట్యూట్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ మధుశేఖర్ ను ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఖాందేష్ శ్రీనివాస్, క్షత్రియ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు హజారి మదన్ మోహన్, బారడ్ గంగామోహన్ ఆదివారం పట్టు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. పట్టణంలోని లోని ఎంజె ఆస్పత్రిలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజులలో డాక్టర్ మధు శేఖర్ మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఆర్మూర్ ప్రాంత ప్రజలకు మరిన్ని మంచి వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు పడాల్ గణేష్, సమాజ్ సభ్యులు సాత్ పుతె శ్రీనివాస్, బొబిడే గంగా కిషన్, సర్వేయర్ షికారి రాజు, పవార్ జగదీశ్వర్ పాల్గొన్నారు.

విజయ్ హైస్కూల్లో వైజ్ఞానిక ప్రదర్శన



ప్రదర్శనకు హాజరైన న్యాయనిర్ణేతలు



ప్రదర్శనను గురించి వివరిస్తున్న విద్యార్థిని

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ ముబారక్ నగర్ విజయ్ హైస్కూల్లో ఆదివారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల కార్యదర్శి డా. అమృతలత, జి. ఇందిరాదేవి, రిటైర్డ్ హెచ్ఎం, కరస్పాండెంట్ వి.ప్రభాదేవి, అకడమిక్ డైరెక్టర్ టి.వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి.సుజాత, ప్రిన్సిపాల్ విజేత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జి.ఇందిరాదేవి, రిటైర్డ్ హెచ్ఎం, రోదసిబీ, డా.సి.స్రవంతి: డా. శిరీషబీ, డా.కార్తీక్, డా. మంజునాథ్, కె.రమేష్, బీ ఎ.లక్ష్మీనాథమ్, ముద్దుకృష్ణ, బీ డా. ఆర్. విజయ్‌బీ జయప్రకాష్ పాటిల్, పి.వినయ్ రెడ్డి, యం.భాస్కర్, టి.విద్యాసాగర్, టి. సునితారెడ్డి, డా. ఆనంద్, స్వప్న, కుసుమలత న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు స్థిరమైన అగ్రికల్చరల్ ప్రయోగం, పరిశుభ్రత, ఆరోగ్యం, వనరుల నిర్వహణ, పారిశ్రామిక అభివృద్ధి, భవిష్యత్ రవాణా, కమ్యూనికేషన్, ఎడ్యుకేషనల్ గేమ్స్, మ్యాథమెటికల్ మోడలింగ్ , యోగా, ఆటలు, క్రీడలు, తెలుగు (సాహిత్యం), ఇంగ్లీష్ (సాహిత్యం) మొదలైన తొమ్మిది విభాగాలలో ప్రాథమిక పాఠశాల నుండి 102, ఉన్నత పాఠశాల నుండి 112 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో ఉత్తమమైన ఎగ్జిబిట్లను జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికచేస్తారు. వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను, న్యాయనిర్ణేతలను విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకులు డా. అమృతలత అభినందించారు.

పీఎస్ఎస్ఎం నవనాథపురం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నవనాథ సిద్ధేశ్వర పిరమిడ్ సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

పిఎస్ఎస్ఎమ్ నవనాథపురం వారి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ నవనాథ సిద్ధేశ్వర పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రం సిద్దుల గుట్ట యందు ధ్యాన, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ పిరమిడ్ సొసైటీలో విశేషంగా కృషి చేస్తున్న 20 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులను సన్మానించారు. ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే మరోవైపు ప్రజలకు ధ్యానం వల్ల కలిగే ఉపయోగాలను వివరిస్తూ వారు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి నిజామాబాద్ ఆర్మూర్, మెట్పల్లికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో 500 మంది పిరమిడ్ మాస్టర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో పి ఎస్ ఎస్ ఎం నవనాథపురం కమిటీ సభ్యులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి, కూనింటిశేఖర్ రెడ్డి, నల్ల గంగారెడ్డి, అమరవాజ్ శ్రీనివాస్, పెంబర్తి నారాయణ, రాజారామ్, సతీష్ ప్రేమ్ కుమార్, నిశాంత్ పాల్గొన్నారు.

ఓబీసీపై అన్ని పార్టీలూ అభిప్రాయాలు తెలపాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

దేశంలో ఓబీసీలు ఎదుర్కొంటున్న సమస్యల పైన అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు తమ ఈభిప్రాయాలు తెలియజేయాలని, కోరుతూ లేఖల ద్వారా డిమాండ్ చేస్తున్నామని బీసీ విద్యార్థి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాదల్ లక్ష్మీనారాయణ అన్నారు.ఆదివారం తెలంగాణ యూనివర్సిటీ లో లేఖలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలో ప్రతి రాజకీయ పార్టీ, రాజకీయ సామాజిక సంస్థ, రాజకీయ సామాజిక ఆర్థిక సమానత్వానికి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామని చెప్తున్నాయని అనానరు. కుల జన గణన, జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు పెంచడం, రాజకీయంగా న్యాయపర న్యాయస్థానాలలో రిజర్వేషన్లు ఓబిసి వాళ్లకు కల్పించడం, జనాభా కనుగుణంగా బడ్జెట్లో కేటాయింపులు చేయడం, రిజర్వేషన్లు అమలులో వ్యక్తులు వ్యవస్థలు పొరపాట్లు చేస్తే వాటి పైన కఠిన చర్యలు తీసుకోవడం, ఓ బి సి పై విధిస్తున్న క్రిమిలేయర్ విధానాన్ని తొలగించడం, ఉద్యోగ నియామకాల్లో పదోన్నతలు ఓబీసీలకు ఒకే విధానమైన రిజర్వేషన్లను అమలు చేయండంపై స్పందన, తీసుకునే నిర్ణయాల పైననే వాళ్ళ విధానం స్పష్టంగా వ్యక్తమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నామన్నారు.. కార్యక్రమంలో వర్సిటీ కార్యదర్శులు నరేష్, కమ్మరి శివ, ప్రకాష్, శివకుమార్, హరికృష్ణ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి

- చాకలి ఐలమ్మ వర్ధంతి నివాళి

తెలంగాణ వీరనారి, పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా పలు పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆమె స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

నవతెలంగాణ-విలేకరులు

నిజామాబాద్‌సిటీ: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు పిలుపునిచ్చారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో వినాయక్ నగర్‌లో గల ఐలమ్మ విగ్రహానికి జెడ్పి చైర్మన్, అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ.. పెత్తందారి వ్యవస్థకు, దొరల పాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ పోరాటం చేశారని గుర్తు చేశారు. దొరల ఆధీనంలో ఉన్న భూములను పేదలకు పంచి సమసమాజ స్థాపనకు కృషి చేసిన ధీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నర్సయ్య,, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం అలుపెరుగని పోరాటాలు చేసి ఎంతోమంది పేద బడుగు వర్గాలకు భూములను పంచుటలో కీలకంగా పనిచేసిన ధీశాలి చాకలి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. కార్యక్రమంలో మన రజక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి నారాయణరావు, ఉపాధ్యక్షులు భూమేష్, నగర అధ్యక్షులు కనక రాజు, ఉపాధ్యక్షులు సత్యనారాయణరావు, ప్రధాన కార్యదర్శి శ్యంసింఘ్ తో పాటు నగర రజక సంఘం నాయకులు ఆయా పార్టీల నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మోపాల్:మండలంలోని మంచిప్ప గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామ పంచాయతీ, రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షులు నవీన్, గ్రామ సర్పంచ్ ఇందూరి సిద్ధార్థ, గ్రామ ఉప సర్పంచ్ జగదీష్, మాజీ ఎంపీటీసీ వెంకట్రాం నాయక్ మాజీ విడిసి అధ్యక్షులు గాంధారి శ్రీనివాస్, సత్యనారాయణ, వీడిసి మెంబర్స్ గొవురు సాయి రెడ్డి, నిమ్మల సాయిరెడ్డి, సాయిరాం, మునిగంటి నరసయ్య, నాయుడు భూపతి, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి :సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఐలమ్మ ఫొటోకు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొప్పు రాజేందర్ మాట్లాడుతూ హక్కుల ఉల్లంఘనకు గురైన భాధితులకు అండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. నిజామాబాద్ జిల్లా వైస్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి విద్యార్థి, యువత చాకలి ఐలమ్మగా మారి బలహీన వర్గాలకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ సుర్బిర్యాల ప్రసాద్. నిజామాబాద్ రూరల్ చైర్మన్ దత్తు గౌడ్. జక్కం కార్తీక్. తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ:మండలకేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రజక యూత్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని, వారి ఆశయసాధనకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కుల పెద్దలు సల్లగరిగె పోషన్న, మీర నర్సయ్య, లోచారం గణేష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కంతేశ్వర్:సాయుధ పోరాట యోధురాలు బిసి నిప్పు కనుక పోరాట యోధురాలు దిశాలి చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ పిలుపునిచ్చారు. ఈవినాయక నగర్లోని హనుమాన్ జంక్షన్ లో గల వీర నారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించిన బిసి సంక్షేమ సంఘం నాయకులు నివాళులు అర్పించారు. బీసీలు తిరగబడితే దేన్నైనా సాధించవచ్చని ఐలమ్మ చరిత్రే నిదర్శనం అని అన్నారు. ఇప్పటికైనా బీసీలు మేలుకొని తమను తాము పరిపాలించు కోవాలని తెలిపారు. ఆమె బాటలో పయనించి బీసీలు తమ హక్కులను సాధించుకుంటారని అన్నారు. కార్యక్రమంలో నరాల సుధాకర్, బుస్స ఆంజనేయులు, కరిపే రవిందర్, నారాయణరావు నాని, చంద్రమోహన్, బస్వరాజ్, రమేష్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు

ఆర్మూర్ :ప్రశ్నించే గొంతుకలు నేటి సమాజానికి తక్షణ అవసరం అని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కుతాడి ఎల్లయ్య అన్నారు. పట్టణం లోని దోబీ ఘాట్ లో వద్ద గల ఐలమ్మ విగ్రహం వద్ద సిపిఎం రజక ఐక్యవేదిక ,బిజెపి ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. నిజామాబాద్ జిల్లా యువజన అధ్యక్షులు మీర శ్రావణ్ మాట్లాడుతూ నేటి యువత కూడా ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆర్థిక స్వావలంబనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భూమన్న, రవి రజక సంఘం మహిళా విభాగం జిల్ల అధ్యక్షురాలు రామ, జిల్లా సలహాదారు బాస్ రమేష్, జిల్ల కార్యదర్శి నరేష్, పట్టణ అధ్యక్షుల శంకర్, మండల అధ్యక్షులు గంగాధర్, బిజెపి పట్టణ అధ్యక్షులు ఉదయ్ యుగంధర్, గటాడి శివ, బలరాం తదితరులు పాల్గొన్నారు.

కంతేశ్వర్:అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో జాతీయ కన్వీనర్ మేత్రి రాజశేఖర్ మాట్లాడుతూ... పండించిన వారికే పంట అని నినదించి భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ అని అన్నారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ప్రజాఉద్యమలకు, ప్రజలు విద్యార్థులు, ఉద్యోగులు ఉద్యమించాలని పిలునిచ్చారు. కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా నాయకులు దేవి , నరేష్ , రాజు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంధమల నాగభూషణం , నక్క రాజేందర్ , మట్టాల దీపక్, బోడ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్:ఆనాడు ఐలమ్మ తాను సాగుచేసిన భూమి కోసం పండించిన పంటను దక్కించుకునేందుకు పోరాటం చేసిందని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఎన్నారై అధ్యక్షులు బట్టు స్వామి తెలిపారు. ఐలమ్మ లాంటి ప్రశ్నించే గొంతుకలు నేటి సమాజానికి తక్షణ అవసరం అని, విప్లవ మూర్తి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నట్టు తెలిపారు.

డిచ్‌పల్లి:తెలంగాణ యూనివర్సిటీలోని న్యూ బాయ్స్ హాస్టల్‌లో ఎన్ఎస్‌యుఐ తెలంగాణ లంగాణ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మకు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షుడు కే.శ్రీశైలం, అనిల్ రాజేందర్, విజయ్, శివ, అనిల్, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్‌సిటీ : నివాళ్లు అర్పిస్తున్న అదనపు కలెక్టర్, అధికారులు, కులసంఘాల ప్రతినిధులు



బాల్కొండ: నివాళ్లు అర్పిస్తున్న రజకసంఘం నాయకులు



ఆర్మూర్ :నివాళ్లు అర్పిస్తున్న సీపీఎం నాయకులు



నిజామాబాద్‌సిటీ : రజకసంఘం ఆధ్వర్యంలో..



మోపాల్ : నివాళ్లు అర్పిస్తున్న గ్రామస్తులు



కంతేశ్వర్: నివాళ్లు అర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు



జక్రాన్‌పల్లిలో..



డిచ్‌పల్లి: టీయూలో

ఓట్లకోసం మభ్యపెట్టేవారిపట్ల అప్రమత్తంగా ఉండాలి

- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- పలు పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

నవతెలంగాణ-బాల్కొండ/ముప్కాల్

ఎన్నికల ముందు ఓట్ల కోసం ఎన్నో చందమామ కథలు చెప్పి ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నం చేస్తారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండల-లోని బస్సాపూర్ గ్రామంలో ఆదివారం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాన కార్యక్రమాల్లో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బుస్సాపూర్‌లో పంచాయతీ భవన నిర్మాణకోసం 20 లక్షల వ్యయంతో శంకుస్థాపన, 6లక్షల వ్యయంతో గోసంగి సంఘం నూతన సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మంత్రి ప్రసంగించారు. తెలంగాణ ప్రజలపై సీఎం కేసిఆర్ కు ఉన్నంత ప్రేమ మరెవరికీ ఉండదని, తెలంగాణ ప్రజల సమస్యలపై, వారి బాగోగులపై కేసిఆర్‌కు ఉన్నంత అవగాహన ఉండదని అన్నారు. కాంగ్రెస్,బీజేపీ నాయకులకు తెలంగాణ ప్రజలపై ఏ మాత్రం ప్రేమ లేదని, ప్రజలకు ఏమీ కావాలో కనీస అవగాహన కూడా లేదని అన్నారు. ఇక్కడ గెలిస్తే 4వేలు పెన్షన్ ఇస్తామని చెప్తున్న కాంగ్రెస్ పార్టీ మొన్ననే కర్ణాటకలో గెలిచింది కదా అక్కడ ఎందుకు 4వేల పెన్షన్ ఇవ్వట్లేదని ప్రశ్నించారు. 200 ఉన్న పెన్షన్ 2వేలు చేసింది కేసిఆర్ అని, కాంగ్రెస్ అబద్ధపు హామీలు నమ్మొద్దని అన్నారు. కేసిఆర్ కంటే ముందు కాంగ్రెస్ పార్టీనే ఉండే కదా అప్పుడు ఎందుకు ఇప్పటిఅంత అభివృద్ధి జరగలేదని ప్రశ్నించారు. ఎద్దు..ఎవుసం మీద అవగాహన లేని పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కూడా కేసిఆర్ ను విమర్శిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయానికి 3 గంటలు కరెంట్ చాలు అని రైతును మళ్ళీ గోస పెట్టే మాటలు చెప్తున్న రేవంత్ ఎక్కడ..? రైతులకు కరెంట్ బాదే ఉండొద్దని వ్యవసాయానికి పుష్కలంగా 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్ ఇస్తున్న కేసిఆర్ ఎక్కడ అని ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ఎంపి అరవింద్ పసుపు బోర్డు పేరుతో రైతులను మోసం చేసి గెలిచి ఆయన ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని నిలదీశారు. మాటలు చెప్పడం కాదు..అభివృద్ధి చేసి చూపాలని సవాల్ చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి, జడ్పిటిసి దాసరి లావణ్య వెంకటేష్, ఎంపీపీ యమగంటి లావణ్య లింగా గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్, గ్రామ సర్పంచ్ కర్రే కళ్యాణి, ఉప సర్పంచ్ జాపు మల్లేష్, ఎంపీటీసీ ఈ పీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్:మండలంలోని నల్లూర్ గ్రామంలో రూ. 1.70 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కె.వి సబ్ స్టేషన్‌ను ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం నిజాంసాగర్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్-82 పై రూ.14 లక్షల వ్యయంతో మరమ్మతుల పనులను సైతం ప్రారంభించారు. రానున్న ఎన్నికల్లో సీఎం కేసిఆర్ కు పూర్తి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బద్దం నర్సవ్వ-నర్సారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, నల్లూరు గ్రామ ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, ఉప సర్పంచ్ స్రవంతి-నవీన్, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, కో అప్షన్ సభ్యులు మునిరోద్దీన్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాల్కొండ :పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి



ముప్కాల్ మండలంలో..

మర్కజ్ కమిటీ అధ్యక్షుడిగా షాహిద్

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో మర్కజ్ కమిటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు .ఈ ఎన్నికల్లో మర్కజ్ కమిటీ అధ్యక్షుడిగా షాహిద్ ప్రత్యర్థి ఇఫ్తాఖారోద్దీన్ పై 10 ఓట్లతో విజయం సాధించాడు. ఉపాధ్యక్షుడిగా సలావుద్దీన్, సెక్రటరీగా సోహెల్, జాయింట్ సెక్రటరీగా శంషుద్దీన్, క్యాషియర్‌గా షోయబ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు మైనార్టీలు వీరికి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. మొత్తం ఓట్లు 802 ఓట్లు పోలైనాయని, ఎన్నికైన ఈ నూతన కమిటీ రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందనీ నిర్వాహకులు తెలిపారు.



ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసిన రాజారాం నాగరాజ్

నవతెలంగాణ-లింగంపేట్

ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కోసం ఆదివారం లింగంపేట్ గ్రామానికి చెందిన రాజారాం నాగరాజు ముదిరాజ్ దరఖాస్తు చేసుకున్నారు. లింగంపేట్ గ్రామానికి చెందిన రాజారాం నాగరాజ్ లింగంపేట్ బీజేపీ నిస్వార్థ కార్యకర్తగా పనిచేస్తున్నారు. 20 సంవత్సరాలుగా పార్టీ చేపడుతున్న ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉండి పార్టీని బలోపేతం చేస్తూ పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. తమకు అవకాశం ఇవ్వాలని ఆయన పార్టీ పెద్దలను కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
సోమవారం | సెప్టెంబర్ 11, 2023 | www.navatelangana.com

శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలి

● సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని భోగేశ్వర ఆలయంలో సోమవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం చేపట్టనున్నామని, కావున మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు భోగేశ్వర ఆలయంలో నిర్వహించే శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవము విజయవంతం చేయాలని గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్ మండల ప్రజలకు కోరారు.

యోధురాలు.. ఐలమ్మ

● చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళి

నవతెలంగాణ-విలేకరుల బృందం

తెలంగాణ సాయుధ పోరాటంలో పీడిత ప్రజల విముక్తి కోసం, భూమికోసం, భుక్తికోసం భూస్వాములు, రజాకార్లతో ప్రాణాలకు తెగించి పోరాడిన యోధురాలు చిట్యాల (చాకలి) ఐలమ్మ అని పలువురు కొనియాడారు. ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహం వద్ద పలువురు నివాళులర్పించారు.

బోధన్ : నిరుపేద రజక కుటుంబంలో జన్మించి పీడిత ప్రజల విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన ఉద్యమబాట మరిచిపోనిదని బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి అన్నారు. రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని సాలూర మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేటి కాలంలో ప్రతి మహిళ చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని సమాజంలో ఉన్న అసమానతలపై, అఘాయిత్యాలపై పోరాడాలని సూచించారు. ప్రభుత్వం రజకుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీసీ బంధు ద్వారా ప్రభుత్వం అందిస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సహాయంతో ఉపాధి మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. అనంతరం రజక సంఘం నాయకులచే జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ వీఆర్ దేశాయ్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు బుద్దె రాజేశ్వర్, లింగారెడ్డి, సర్పంచ్ చంద్రకళ, ఎంపీటీసీ సవిత, ఐడీసీఎంఎస్ డైరెక్టర్ రాజాగౌడ్, సొసైటీ చైర్మెన్ జనార్ధన్, రజక సంఘం అధ్యక్షులు లక్ష్మణ్, సాలూర బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సయ్య, బోధన్ పట్టణం రైతు విభాగం అధ్యక్షులు నక్క లింగారెడ్డి, గ్రామస్తులు కేజీ గంగారాం, ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు లింబూర్ లక్ష్మణ్, అంబేద్కర్ సంఘం నాయకులు సాలెన్ సంజీవ్, రజక సంఘం సభ్యులు మల్లెపూల నర్సిములు, సంతోష్, ఉషం గంగారాం తదితరులు పాల్గొన్నారు.

గాంధారి : మండల కేంద్రంలో, మండలంలోని వివిధ గ్రామాల్లో రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి గాంధారి జెడ్పిటిసి శంకర్ నాయక్‌తో కలిసి గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్ పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే మండలంలోని జువ్వాడి, మతు సంగెం గ్రామంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో


బోధన్ : నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు


మాచారెడ్డి : పాలంచలోని ఫరిద్‌పేట్‌లో..

ఎంపీటీసీలు తూర్పు రాజు, కామెల్లి బాలరాజు, పత్తి శ్రీనివాస్, ఏఎంసి వైస్ చైర్మన్ రెడ్డిరాజు, ఉప సర్పంచ్ కొమ్ముల రమేష్ రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డి :పాల్వంచ మండలంలోని ఫరీద్‌పేట్ గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో ఎంతో మందికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మ అని ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత యువతపైన ఉందన్నారు.

ఎడపల్లి : మండల కేంద్రంలో చాకలి చిట్యాల ఐలమ్మ 38వ వర్ధంతి రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్, ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్, జెడ్పీ వైస్ చైర్మన్ రజితా ఎల్లయ్య యాదవ్, ఎంపీటీసీలు గుంజరి మనీషారెడ్డి, నాయిడి స్రవంతి పోతన్న, షేక్ బాబా, గ్రామపెద్దలు మోహన్‌రెడ్డి, బంజ కామప్ప, ఎడపల్లి రజక సంఘం మండలాధ్యక్షులు దేగం ముత్యం, రజక సంఘం బోధన్ నియోజకవర్గ కన్వీనర్ వినోద్, మండల ప్రధాన కార్యదర్శి మల్లెపూలు శ్రీనివాస్, మండల రజక సోదర, సోదరిమనులందరు పాల్గొని వీరనారి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

రెంజల్ : మండలంలోని తాడేపల్లి గ్రామంలో ఐలమ్మ వర్ధంతి వేడుకలను నిర్వహించినట్లు రజక సంఘం అధ్యక్షులు సాయిలు పేర్కొన్నారు. ఆదివారం గ్రామంలోని గాంధీ విగ్రహం సమీపంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన ధీర వనిత అని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

రాజంపేట్ : మండల కేంద్రంతో పాటు, ఆరేపల్లి గ్రామంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంగెపు విజయ్ కుమార్, యువసేన అధ్యక్షుడు దగ్గరి నరేష్, సంఘం నాయకులు ఆర్గొండ నర్సింలు, సంగెపు యాదయ్య, బక్కోళ్ల పోచయ్య, దగ్గరి నర్సింలు, రమేష్, వెంకటి, రాజయ్య, స్వామి, నిఖిల్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

లింగంపేట్ : మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 38 వర్ధంతి వేడుకలు నిర్వహించారు. మండల కోఆర్డినేటర్ సాయిలు అయిలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలన్నారు. రజకులకు రజక బంధు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలన్నారు. రజకులకు ఐదు లక్షల బీమా సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. 45 సంవత్సరాలు నిండిన ప్రతి రజకునికి ఆసరా పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సదాశివనగర్ :మండలంలోని పలు గ్రామాల్లో ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె పోరాటం స్ఫూర్తిని కొనియాడారు. మండలంలోని తిర్మన్‌పల్లి, సదాశివనగర్, భూంపల్లి, వజ్జపల్లి, ఉత్నూర్ తదితర గ్రామాల్లో ఉత్సవాలను నిర్వహించారు.

పిట్లం :దొరల గడీలను ఎదిరించిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చాకలి అశోక్ రాజ్ అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు గల రోడ్డుపై రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి 38వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధిపత్యం, అన్యాయాన్ని నిలదీసిన శివంగి వివక్షపై వీరోచితంగా పోరాడిన యోధురాలన్నారు. దొరతనాన్ని ఎదిరించిన ధీరత్వం ఆమె సొంతమని, భూస్వాములపై గర్జించి పోరాడిన వీర వనిత అని కొనియాడారు. భూమికోసం, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం రజాకార్లను సైతం తరిమి కొట్టి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలు వీరోచితంగా పోరాడిన వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు చాకలి అంబదాస్, పట్టణ అధ్యక్షులు చాకలి బాలు, పెద్దలు సాయిలు, మారుతి, హన్మాండ్లు, పండరి, సాయిలు, రవి, ప్రవీణ్, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించినట్టు చాకలి ఐలమ్మ సంఘం నాయకుడు కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా జుక్కల్ కేంద్రంలో చాకలి సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆమె చేసిన పోరాటాలను సంఘం నాయకుడు కృష్ణ వివరించారు. అదేవిధంగా మహమ్మదాబాద్‌లో గ్రామ చాకలి సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.రాములు, విండో చైర్మెన్ శివానంద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సాయాగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నీలుపటేల్, కాంగ్రెస్ నాయకుడు దాదారావ్ పటేల్, చాకలి సంఘం సభ్యులు మారుతి, గంగారాం, సంతోష్, బాలాజీ, సుభాష్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.


ఎడపల్లి :మాట్లాడుతున్న జెడ్పీ వైస్ చైర్‌పర్సన్


రాజంపేట్ మండలంలో..


జుక్కల్‌లో..

లింగంపేట్‌లో మేరాదేశ్ మేరా మట్టి


మట్టిని సేకరిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-లింగంపేట్

75 సంవత్సరాల స్వతంత్ర అమృతోత్సవం సందర్భంగా అమరవీరుల స్తూపం నిర్మాణం కొరకు ఆదివారం మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, లింగంపేట్ మండల ఇన్చార్జ్ మర్రి రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి బాపురెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ నెంబర్ రవీందర్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ లింగరావు, వడ్ల రామచందర్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు మహారాజుల మురళి, నియోజకవర్గ ఫుల్టైమర్ అశోక్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బొల్లారం సాయిలు, ఓబీసీ మండలాధ్యక్షులు ఉదేశ్, మండల కోఆర్డినేటర్ వంశీ, ఓబీసీ ఉపాధ్యక్షులు తల్వార్ సాయిలు, పట్టణ అధ్యక్షులు నవీన్, మ్యాదరి ప్రసాద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కూచిపూడి నాట్యంలో చిన్నారులు ప్రతిభ చాటాలి


చిన్నారులకు అభినందన..

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని గడికోట ట్రస్ట్ ఆధ్వర్యంలో చిన్నారులకు కూచిపూడిలో శిక్షణ అందిస్తున్నారు. కాగా వారిని ఆదివారం జెడ్పిటిసి తీగల తిరుమల్‌గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాదులోని శిల్పాకల వేదికలో ఈ నెల 29వ తేదీన నిర్వహించే కూచిపూడి శిక్షణ కార్యక్రమానికి దోమకొండ నుంచి 20 మంది చిన్నారులు ఎంపికయ్యారు. నాలుగు వారాలపాటు జరిగే శిక్షణ కార్యక్రమానికి దోమకొండ నుంచి 20 మంది చిన్నారులు బయలుదేరు వెళ్తున్నారు. అందులో భాగంగా చిన్నారులను జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, ట్రస్ట్ సీనియర్ మేనేజర్ బాబ్జి చిన్నారులను అభినందించారు. అనంతరం రెండు వాహనాలలో చిన్నారులు హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో గడికోట ట్రస్ట్ సిబ్బంది గణేష్ ఉన్నారు.

సోదర భావంతో పండుగలను నిర్వహించుకుందాం

● మజీద్ అండ్ మదర్సా అధ్యక్షులు


మాట్లాడుతున్న యాదుల్ సహెబ్

నవతెలంగాణ-పిట్లం

సోదరభావంతో పండుగలను నిర్వహించుకుందామని మజీద్ అండ్ మదర్సా మండల అధ్యక్షులు యాదుల్ సహెబ్ అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో పోలీసుల ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి పండగ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు కృషి చేద్దామన్నారు. యువతరానికి జోష్ ఎక్కువ ఉంటుందని వారిని కట్టడి చేసే బాధ్యత మనపై ఉందని, రిమోట్ కంట్రోల్ మన చేతుల్లో పెట్టుకుని మన పిల్లలను మనం కంట్రోల్ చేస్తే గొడవలు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉంటుందని అందుకు అందరం బాయ్‌బాయ్ అంటూ కలిసుందామని హిందూ ముస్లింలకు ఆయన సూచించారు. అనంతరం స్థానిక ఎస్సై విజయ్ కొండ మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరి అనుమతులు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ లింబాద్రి, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, హిందూ, ముస్లిం మతపెద్దలు, పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా గుంత


రోడ్డుపై ప్రమాదకరంగా మారిన గుంత

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని పేపర్‌మిల్లు, కందకుర్తి గ్రామాల మధ్య నడిరోడ్డుపై ఏర్పడ్డ గుంత ప్రమాదకరంగా మారింది. కొత్త వ్యక్తులు వాహనాలపై వెళ్తూ ఉండడంతో ఇక్కడ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. నడిరోడ్డు పైన గుంత పూర్చాలని రోడ్డు భవనాల శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా వారు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని, అధికారులు కనీసం ప్యాచ్ వర్క్ అయినా చేపట్టి గుంతలకు మరమ్మతులు జరిపించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన నూతన కార్యవర్గం

నవతెలంగాణ-రాజంపేట్

మండల కేంద్రంలో మార్కండేయ ఆలయంలో పద్మశాలి సంఘం సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడు మచ్చ నర్సింలు, ఉపాధ్యక్షుడు చిలువేరి రవి, ప్రధాన కార్యదర్శి మచ్చ భాస్కర్, కార్యదర్శి పాముల సంతోష్, సహాయ కార్యదర్శి వడ్లకొండ హరికృష్ణ, మహేశ్వరి నర్సింలు, కోశాధికారులు దేవుని బద్రీనాథ్, ఇప్పకాయల రవిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మచ్చ నర్సింలు మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం కల్పించిన సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలి సంఘం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న మెగా డీఎస్సీ పోస్ట్‌లు వెంటనే విడుదల చేయాలి

● కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫియోద్దీన్

నవతెలంగాణ-లింగంపేట్

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న మెగా డీఎస్సీ పోస్టులను వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫీయోద్దీన్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడారు. నీళ్ల, నిధులు, నియామకాలు అని తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 23వేల టీచర్ పోస్టులు ఖాలీగా ఉంటే కేవలం 5089 పోస్టులు విడదలు చేయడం సిగ్గుచేటని అన్నారు. అనేక మంది టెట్ క్వాలిఫై


రఫియోద్దీన్

అయిన విద్యార్థులు చాలా మంది ఉన్నారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో అనేక సబ్జెక్ట్‌ల పోస్టులు ఉపాధ్యాయులు లేక ఖాళీగా ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడంలో తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. పాఠశాలలో సరిపడే ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం లేదని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేసి, కార్పొరేట్ విద్యా వ్యవస్థను ప్రోత్సహిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని వివరించారు. బి.ఆర్.యస్ ప్రభుత్వం తక్షణమే మెగా డీఎస్సీని ప్రకటించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

లోన్లు ఇస్తామని ఆశపెట్టి మోసం చేసిన ప్రభుత్వం

● డా.నిజ్జన రమేష్

నవతెలంగాణ-లింగంపేట్

గతంలో బీసీ వర్గాలలో ఉన్న యువతకు ఉపాధి కల్పిస్తామని వేలాది మందితో దరఖాస్తు చేయించి ప్రభుత్వం బీసీ వర్గాలలో ఉన్న యువతను మోసం చేసిందని తెలంగాణ జన సమితి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ నిజ్జన రమేష్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఆదివారం మండల కేంద్రంలోని తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని గ్రహించి బీసీ బంధు ఇస్తున్నామని దరఖాస్తు చేయించి నెలలు గడుస్తున్నా ఒకటి రెండు ఇచ్చి మిగతా వారిని కనీసం పట్టించుకోవడం లేదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలు చాలామంది లోన్ల కోసం అప్లై చేసుకొని సంవత్సరం


మాట్లాడుతున్న నిజ్జన రమేష్

అవుతుందని ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని, వేలాది రూపాయలు ఖర్చు చేసుకొని ఎదురుచూస్తున్నారని తెలిపారు. బడ్జెట్ లేదు అని చెప్తున్నారు తప్పా లోన్లు ఇవ్వకుండా, ఉపాధి చూపకుండా మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మైనార్టీలకు కూడా మైనార్టీ బంధు ఇస్తామని చెప్పినా.. కార్యరూపం దాల్చడం లేదని మండిపడ్డారు. ఎన్నికలలో లబ్దిపొందడం, మాయమాటలు ప్రజలకు ఆశచూపి ఎన్నికలు అయ్యాక ప్రజలను మోసం చేస్తారని తెలిపారు. వచ్చే నెలలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతుందని, ఎన్నికల కోడ్ అని చెప్పి మాట తప్పుతుంది కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, ఉపాధ్యక్షులు ఫూల్ సింగ్ నాయక్, మండల అధ్యక్షులు బట్టు లక్ష్మణ్, గోపి నాయక్, రతన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

షబ్బీర్ అలీని గెలిపించుకుంటాం

● ఈసాయిపేట సంఘాల తీర్మానం


నవతెలంగాణ-మాచారెడ్డి

పాల్వంచ మండలంలోని ఈసాయిపేట గ్రామానికి చెందిన పలు సంఘాల సభ్యులు కాంగ్రెస్ నుంచి కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న షబ్బీర్ ఆలీని గెలిపించుకుంటామని తీర్మానం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. తనకు మద్దతిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.

విజయ్ హైస్కూల్‌లో సమావేశం

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని మామిడిపల్లి విజయ్ హైస్కూల్‌లో పాఠశాల విద్యార్థుల మాతృమూర్తుల సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. కవితాదివాకర్ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయ్ విద్యాసంస్థల అధినేత డా. అమృతలత పిల్లల చదువు - క్రమశిక్షణ, వారి అభివృద్ధి - వికాసం పరీక్ష విధానంపై సందేశాలను తీర్చి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థుల తల్లుల సూచనల పట్ల స్పందించారు. తదనంతరం మాతృమూర్తులను ఉల్లాస పరచడానికి త్రోబాల్, బాంబ్ ఇన్ ద సిటీ, సోలో డాన్స్ తదితర పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన మాతృమూర్తులకు పాఠశాల వార్షికోత్సవం రోజున బహుమతులు అందజేస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు

విద్యుత్ షాక్ తో గేదె మృత్యువాత



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్ పల్లి గ్రామంలో ఆదివారం ఉదయం విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దండిక నడ్పి మల్లయ్యకు చెందిన గేదె ఉదయం మేత కోసం అటవీ ప్రాంతానికి తీసుకెళ్తున్న సమయంలో గ్రామ శివారులో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్‌కు గురైంది. ట్రాన్స్ ఫార్మర్ పక్కనే ఏపుగా పెరిగిన గడ్డిని తినేందుకు ప్రయత్నించిన గేదె విద్యుత్ తీగలకు తగలడంతో షాక్ కు గురై మృతి చెందింది. గేదె మృతితో సుమారు రూ.60 వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు మల్లయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. విద్యుత్ షాక్‌తో గేదె మృతి చెందిన విషయాన్ని సంబంధిత విద్యుత్ శాఖ, పశువైద్యాధికారి రాజశేఖర్ కు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

హైదరాబాద్‌లోని శ్రీకృష్ణ రెసిడెన్సి జరిగిన తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఎన్నికలో వి.ప్రభాకర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగా మోహన్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్, సాఫ్ట్బాల్ ఇండియా కోచ్ డాక్టర్ కృష్ణ, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి , జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్‌లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సాఫ్ట్ బాల్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇంద్రానగర్ కాలనీవాసులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

డాక్టర్ భూపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండలకేంద్రంలోని ఇంద్రానగర్ కాలనీకి చెందిన కొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలోని ఇంద్రనగర్‌లో కాంగ్రెస్ పార్టీ గడపగడపకు ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేసిన పనులన్నింటిని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బంగ్లా వసంతరావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు వినోద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

- 1,35,160నగదు, 5 సెల్ ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సూచనలతో టాస్క్ ఫోర్స్ సీఐ అంజయ్య, టాస్క్ ఫోర్స్ టీమ్ శనివారం అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత పక్కా సమాచారం మేరకు ఓ ఫంక్షన్ హాల్ ముందు పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. ఈ దాడుల్లో 1,35,160 రూపాయలు పేకాట ఆడుతున్న ఆరుగురి ముఠా, సెల్ ఫోన్స్ 5, ఆర్గనైజర్ ఇబ్రహీం ఖాన్‌ను టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నగదు, పేకాటరాళ్లు, 5 సెల్ ఫోన్లు, ఆర్గనైజర్ ఇబ్రహీం ఖాన్‌ను 5వ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ అంజయ్య ఆదివారం తెలిపారు. ఈ దాడులలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఐదవ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీట్ ర్యాంకర్‌కు సన్మానం



నీట్ ర్యాంకర్‌ను సన్మానిస్తున్న పట్వారి తులసి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని నర్సయ్య, లావణ్యల కూతురు వింధ్య నీట్ ఎంట్రన్స్ లో రెండవ కౌన్సిలింగ్‌లో జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మెడిసిన్ సీటు పొందిన సందర్భంగా ఆదివారం పట్టణ సామాజిక సేవకులు పట్వారి తులసి కుమార్ వారి నివాసంలో శాలువా, పూలమాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వింధ్య మాట్లాడుతూ భవిష్యత్తులో కార్డియాలజిస్ట్ డాక్టర్‌గా పట్టణానికి సేవలందిస్తానని అన్నారు. కార్యక్రమంలో సందీప్, ఫారుక్, తదితరులు పాల్గొన్నారు.

రమేష్ కార్తీక్ నాయక్‌కు సన్మానం

నవతెలంగాణ- జక్రాన్‌పల్లి

మండలంలోని వివేక్ నగర్ తండా గ్రామానికి చెందిన యువ రచయిత రమేష్ కార్తీక్ నాయక్‌ను మాజీ ఎమ్మెల్సీ భూపతి రెడ్డి శాలువతో పూల బొకేతో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బంగ్లా వసంతరావు, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వినోద్, కాంగ్రెస్ కమిటీ సభ్యులు, తండా వాసులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేత జట్టుకు బహుమతుల ప్రదానం



బహుమతులు ప్రదానం చేస్తున్న సర్పంచ్, ఉపసర్పంచ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనాపూర్ గ్రామంలో యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. స్థానిక సింగిల్ విండో చైర్మన్ బడాల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ క్రికెట్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతగా నిలిచిన అజయ్ జట్టు సభ్యులకు ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో బహుమతులను ప్రధానం చేశారు. సర్పంచ్ దయా దేవయ్య, ఉప సర్పంచ్ తీగల జలంధర్ చేతుల మీదుగా సింగిల్ విండో చైర్మన్ బడాల రమేష్ స్పాన్సర్ చేసిన బహుమతులను విజేత జట్టు సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బడాల రమేష్ మాట్లాడుతూ గ్రామంలోని యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే క్రికెట్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణ వల్ల యువతలో క్రమశిక్షణ అలవాడి, స్నేహభావం పెంపొందుతుందన్నారు. గ్రామంలోని యువజన సంఘాలకు క్రీడ పోటీలు నిర్వహించి, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న సింగిల్ విండో చైర్మన్ బడాల రమేష్ కు నాయకులకు యువజన సంఘాల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు లకావత్ గంగాధర్, రాజా గౌడ్, చిన్నారెడ్డి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ చీఫ్ ఇంజినీర్ కార్యాలయం ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం పునర్వ్యవస్థీకరణలో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నెలకొల్పిన చీఫ్ ఇంజనీర్ కార్యాలయాన్ని ఆదివారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విఠల్‌రావు, అదనపు కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాలకు మరింత మెరుగైన రోడ్డు, కల్వర్టులు వంటి వసతులు అందుబాటులోకి రావాలనే సంకల్పంతో ప్రభుత్వం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగాన్ని పునర్వ్యవస్థీకరించడం జరిగిందన్నారు. ఫలితంగా కొత్తగా మరిన్ని పోస్టులు ఏర్పడ్డాయని అన్నారు. పనుల కోసం హైదరాబాదుకు వెళ్లే అవసరం లేకుండా స్థానికంగానే సకాలంలో వేగంగా పనులు జరిగేందుకు ఆస్కారం ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజినీర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి.సీతారాములు కు, ఇతర అధికారులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ అధికారులు భావన్నా, ప్రభాకర్, రాజేశ్వర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పశువైద్యశాల

- ఊడిన స్లాబు పెచ్చులు
- ప్రాణభయంతో వైద్య సేవలు అందిస్తున్న సిబ్బంది



పెచ్చులూడిన పైభాగం



పశువైద్యశాల భవనం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని పశువైద్యశాల శిథిలావస్థకు చేరుకుంది. వర్షం పడుతున్నప్పుడు పశు వైద్యశాల స్లాబు పెచ్చులు ఊడడంతో ప్రాణభయంతో సిబ్బంది వైద్య సేవలను అందిస్తున్నారు. పశు వైద్యశాల భవనం 1974లో నిర్మించారు. 49 సంవత్సరాల నుంచి ఇందులోనే వైద్య సేవలను అందిస్తున్నారు. రెండు సంవత్సరాల నుంచి పశు వైద్యశాల స్లాబు పెచ్చులు ఊడి వర్షం పడడంతో వైద్యశాల అతా నీటితో నిండిపోవడంతో సిబ్బంది కాలు పెట్టలేని పరిస్థితిలో ఉంది. వర్షాలు పడినప్పుడు పైపెచ్చులు ఊడి పశు వైద్య సిబ్బందిపై రైతులపై పడే అవకాశం ఉంది. వర్షం పడితే వైద్యశాలలో నిలబడలేక పోతున్నామని రైతులు అంటున్నారు. పశు వైద్యశాలలో వర్షపు నీరు రావడంతో అందులోగల బీరువాలు, డాక్యుమెంటు పాడైపోయే ప్రమాదం ఉంది. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పశువైద్యశాలపై ప్రత్యేక దృష్టి సారించి నూతన భవనం నిర్మించాలని రైతులు, యాదవులు కోరుతున్నారు.

కొత్త భవనం నిర్మించాలి



సతీష్ యాదవ్-పడకల్

మండల కేంద్రంలోని పశువైద్యశాల శిథిలావస్థకు చేరుకుంది. పశు వైద్యశాలకు వెళ్లి జీవాలకు మందులు తెచ్చుకోవాలంటే వర్షం పడినప్పుడు పశువైద్యశాలలోకి వెళ్లి నిలబడలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వం యాదవులకు గొర్రెల యూనిట్లకు సంబంధించిన డాక్యుమెంటు కొరకు వెళ్లినప్పుడు స్లాబు ఊరువడంతో నిలవడానికి జాగలేదు. డాక్యుమెంటు తడిసిపోయే ప్రమాదస్త ఉంది. వెంటనే పశు వైద్యశాలకు నిధులు మంజూరు చేసి కొత్త భవనం నిర్మించాలి.

మరమ్మతులైనా చేయాలి



సుమన్ యాదవ్ పడకల్

మండల కేంద్రంలోని పశు వైద్యశాల శిథిలావస్థకు చేరుకుంది. పశువైద్యశాలను నిర్మించి జీవాలకు సరైన మందులు, వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలి. పశు వైద్యశాల మరమ్మత్తులైన చేపట్టి వైద్య సేవలు అందించే విధంగా ప్రభుత్వము ప్రయత్నం చేయాలి.

పలుమార్లు అధికారులకు విన్నవించాం

పశు వైద్యాధికారి శిరీష



పశు వైద్యశాల శిథిలా వస్థకు చేరుకుందని పైఅధికారులకు పలు మార్లు విన్నవించాం. స్లాబ్ ఊర్వడంవల్ల మెడిసిన్, రిజస్టర్లు, ఫర్నీచర్ పాడవుతోంది. పాడవుతోంది. భారీ వర్షాలు కురిసినప్పుడు అందులో పనిచేయడం ఇబ్బందిగా ఉంది.

నిధులకోసం ప్రతిపాదనలు పంపాం

జగన్నాథ చారిజిల్లా జాయింట్ డైరెక్టర్

జిల్లాలో శిథిలావస్థకు చేరుకున్న 19 పశు వైద్యశాలలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అడిగినప్పుడు గత రెండు నెలల క్రితమే పశు వైద్యశాలలకు నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపించాం. డిపార్ట్మెంట్ కు వచ్చిన బడ్జెట్ ప్రకారము రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు అయితే పశువైద్యశాలలు నిర్మించే అవకాశం ఉంది.

అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- యాదవ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు మంజుల యాదవ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని యాదవ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు మంజుల యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని బషీరాబాద్ గ్రామంలో సర్పంచ్ సక్కారం అశోక్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పలువురు లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు మంజుల యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమం యాదవులు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దోహదం చేస్తుందన్నారు. యాదవులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు జిల్లా యాదవుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. గొర్రెలను పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ కు, రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి రుణపడి ఉంటామని లబ్ధిదారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా 16 మంది లబ్ధిదారులకు 21గొర్ల చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ రావు, వెటర్నరీ అసిస్టెంట్ ప్రవీణ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బైకానీ మహేష్, నాయకులు తోట అప్పయ్య, రాజు, అబ్బాస్, ఆశన్న, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



పంపిణీ చేసిన గొర్రెలు

చిటిమిల్ల హరిప్రసాద్ ఆర్యవైశ్య కళాశాల భూమిపై విచారణ చేయాలి

- పీవైఎల్, పీడీఎస్‌యూ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

చిటిమిల్ల హరిప్రసాద్ ఆర్యవైశ్య జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం బొర్గం (పి) వద్ద ఉన్న 4 ఎకరాల 22 గుంటల భూములపై తక్షణమే ప్రభుత్వం విచారణ జరిపించాలని పీవైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనమల సత్యం, శ్రీనివాస్, పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.గౌతమ్ కుమార్, జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్ ఆర్ భవన్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చిటిమిల్ల హరిప్రసాద్ ఆర్యవైశ్య జూనియర్ కళాశాల కోసం 1992 లో 4 ఎకరాల 22 గుంటలు ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనుగోలు చేశారని తెలిపారు. 1994లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కర్ రెడ్డి శంకుస్థాపన చేసారని, అక్కడ ఇప్పటి వరకు కళాశాల నిర్మించలేదని అన్నారు. భూములను కొంత మంది వ్యక్తులు వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకొని కబ్జా చేయటం సరైంది కాదని ఆర్య వైశ్య జూనియర్ కళాశాల భూములపై ప్రభుత్వం విచారణ చేయాలని, కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, భూములను కాపాడాలని అన్నారు. ఆ భూములను విద్యార్థుల కళాశాల నిర్మాణానికి వాడాలని లేనిచో ఆందోళనా కార్యక్రమలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు బండమీద నర్సయ్య, తంకడి భాస్కర్ , దేవిక ,సునీల్, రవీందర్,ఆకాష్, శివసాయి, విజయ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

తపాలా శాఖలో మరిన్ని సేవలు



- సహాయ పర్యవేక్షకురాలు యాపారు సురేఖ

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజలకు సేవలను అందిస్తున్న భారత తపాలా శాఖ వినియోగదారులకు మరింత చేరువకానుంది అని తపాలా శాఖ సహాయ పర్యవేక్షకురాలు యాపారు సురేఖ గురువారం తెలిపారు. తాజాగా విదేశాలకు వస్తువులను ఎగుమతి చేసే సంస్థలకు శుభవార్త చెప్పింది. తక్కువ ఖర్చుతో సులభంగా డాక్ నిర్యాత్ కేంద్రాల ద్వారా నిజామాబాద్, కామారెడ్డి పట్టణంలో విదేశాలకు వస్తువులను పంపించేందుకు ప్రత్యేకంగా డాక్ నిర్యాత్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇంపోర్ట్ , ఎక్స్‌పోర్ట్, లైసెన్స్, ఐఈసి కోడ్ కలిగిన సంస్థలు డీఎన్‌కే ద్వారా సులభంగా అతి తక్కువ ధరలో విదేశాలకు ఎగుమతి చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా ఫ్రీ హోమ్ పిక్‌అప్‌తోపాటు అతి తక్కువ ధరలో పార్సల్ ప్యాకింగ్ యూనిట్ ద్వారా ప్యాక్ చేయడం కూడా జరుగుతుందని తెలిపారు. భారత తపాలా శాఖ జాయింట్ పార్సెల్ ప్రొడక్ట్ పేరుతో రైల్వే బోర్డు ద్వారా పార్సెల్స్ డెలివరీ చేయనుంది. పార్సల్స్ పిక్ అప్ చేసుకుని బుకింగ్ చేసి రైల్వే ద్వారా సురక్షితంగా మెటల్ బాక్సెస్‌లో ట్రాన్స్‌పోర్ట్ చేసి డెలివరీ చేసే సౌకర్యం కూడా కలిగించనుందని చెప్పారు. మరిన్ని వివరాల కొరకు తమ దగ్గరలోని పోస్ట్ ఆఫీసుని సంప్రదించాలని తెలిపారు.

బీసీ సింహగర్జనకు తరలిన బీసీ సంఘాల నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ మైదానంలో జరగనున్న బీసీ సింహగర్జన మహాసభలో పాల్గొనడానికి నిజామాబాద్ నుండి పెద్ద ఎత్తున బయల్దేరిన బీసీ కుల సంఘాల నాయకులు ఆదివారం తరలివెళ్లారు.మేమెంతో మా వాట అనే నినాదంతో జరుగుతున్న ఈ సభ విజయవంతంతో అన్ని రాజకీయ పార్టీల్లో చలనం వచ్చి బీసీలకు 60శాతం టికెట్లను తప్పకుండ ఇస్తారనే ఆశాభావాన్ని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ వ్యక్తం చేశారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బీసీలందరు ఏకమైననాడు విజయాలను సాధిస్తారని అన్నారు. రాజకీయంగా అవకాశాలు వచ్చిన రోజు బీసీ జాతులు మనుగడ సాధిస్తాయనిఅన్నారు. రాజకీయ అవకాశం రాని జాతులు ఎన్నో చరిత్రలో కానరాకుండా పోయాయని గుర్తు చేశారు. హైదరాబాద్ వెళ్లిన వారిలో బుస్స ఆంజనేయులు, సత్యప్రకాష్, కరిపే రవిందర్, మాడవేడి వినోద్ కుమార్, ధర్మనం దేవేందర్, చంద్రమోహన్, సురేందర్, సంజీవ్, లక్ష్మీనారాయణ రాజు, రమేష్, తంగెళ్లపల్లి శ్రీనివాస్, లక్ష్మణా చారి, కోడూరి స్వామి, గంగాధర్, పోశెట్టి, బస్వరాజ్, రమణ స్వామి, శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు



సింహగర్జనకు వెళ్తున్న బీసీ నాయకులు

మహతి ఆశ్రమానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని మహతి ఆశ్రమానికి ఆదివారం తెలంగాణకు చెందిన జిడబ్ల్యూఏసి ఖతార్ ఎన్నారై సంస్థ సభ్యులు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారని ఆశ్రమ నిర్వాహకులు నరేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సహాయం ఆశ్రమంలోని చిన్నారులకు చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన జిడబ్ల్యూఏసి సభ్యులకు మహతి ఆశ్రమం నిర్వాహకులైన నిర్మల, నరేష్ కుమార్, స్వరూప కృతజ్ఞతలు తెలిపారు.

సికింద్రాపూర్‌లో కమ్యూనిటీ పోలీసింగ్



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నవతెలంగాణ- జక్రాన్‌పల్లి

మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో ఆదివారం కమ్యూనిటీ పోలీసింగ్ మండల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామపంచాయతీలో యువతీ యువకులకు గ్రామస్తులకు ట్రాఫిక్ నిబంధనలపై, సైబర్ నేరాలపై, గంజాయి, మత్తు పదార్థాలపై ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగామణి గంగాధర్ ఉప సర్పంచ్ గంగామణి సంతోష్ , వార్డు సభ్యులు,టిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు అప్పాల అరుణ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ లోలం జగదీష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆరవ రోజుకు రిలే దీక్షలు



దీక్షల్లో కూర్చున్న కాంట్రాక్టు అధ్యాపకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో కాంట్రాక్టు అధ్యాపకులు చేపట్టిన దీక్షలు ఆదివారం నాటికి ఆరవ రోజు కు చేరుకున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఘం అధ్యక్షులు వి దత్తాహరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 12 యూనివర్సిటీ లలోపనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజేషన్ చేయాలని నిరంతరంగా పోరాటం చేస్తున్నామన్నారు . ముఖ్యమంత్రి మా రెగ్యులరైజ్ కోసం ఒక ప్రకటన చేయాలని విన్నవించారు.శనివారం కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు విద్యాశాఖ మంత్రి కలిశారని తెలిపారు. ఇప్పటికైన సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. రిలే దీక్షలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంటాక్ట్ పురుషోత్తం, సురేష్, నాగేశ్వరరావు, కిరణ్ రాథోడ్, నాగేంద్రబాబు, జి శ్రీనివాస్, ఆనంద్ బాబు, జలంధర్, డాక్టర్ మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుడు ఎల్లయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ- నవీపేట్

నవీపేట్ గ్రామపంచాయతీ కార్మికుడు గడ్డం ఎల్లయ్య ఆటో ప్రమాదంలో మృతి చెందడంతో సిఐటియు ఆధ్వర్యంలో జిపి కార్మికులు ఆదివారం మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. గడ్డం ఎల్లయ్య శనివారం విధులు నిర్వహించి ఇంటికి వెళుతుండగా వెనుక వైపు నుండి ఆటో ఢీకొనడంతో ఆసుపత్రికి తీసుకెళ్లగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు ఎల్లయ్య అంత్యక్రియల్లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్, యూనియన్ అధ్యక్షులు ఆంజనేయులు, గంగాధర్, రవి, భూమేష్, పోసాని, సావిత్రి తదితరులు పాల్గొన్నారు



సంతాపం తెలుపుతున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

కార్మికుడి దహన సంస్కారాలకు పది వేలు అందజేత

నవీపేట్ మేజర్ గ్రామపంచాయతీ సఫాయి కార్మికుడు ఎల్లయ్య దహన సంస్కారాలకు పాలకవర్గం తరఫున వార్డు సభ్యులు నవీన్ రాజ్ కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయలు అందజేశారు. కార్మికుడి మృతి పట్ల పాలకవర్గం తరఫున కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వార్డు సభ్యులు నవీన్ రాజ్ ప్రకటించారు. కుటుంబ సభ్యులకు పాలకవర్గం అండగా ఉంటుందని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
సోమవారం | సెప్టెంబర్ 11, 2023 | www.navatelangana.com

విజయ్ హైస్కూల్లో మదర్స్ మీట్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ ముబారక్ నగర్ విజయ్ హైస్కూల్లో ఆదివారం మదర్స్ మీట్ కార్యక్రమం జరిగింది. విద్యార్థుల భవిష్యత్ ప్రణాళికలపై విద్యార్థుల తల్లులకూ, ఉపాధ్యాయులకూ మధ్య అవగాహన కల్పించేందుకు విద్యార్థుల పురోగతిపై చర్చించేందుకు ప్రతియేటా మదర్స్ మీట్ నిర్వహిస్తామని డా. అమృతలత తెలిపారు. విద్యార్థుల తల్లుల తరపున సుజాత అధ్యక్షత వహించగా, పాఠశాల కార్యదర్శి డా. అమృతలత, కరస్పాండెంట్ వి.ప్రభాదేవి, అకడమిక్ డైరెక్టర్ టి.వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి.సుజాత, ప్రిన్సిపాల్ విజేత, ఇన్చార్జ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల వివిధ సమస్యల గురించి వాటి పరిష్కారం గురించి టీచర్స్, మదర్స్ ప్రశాంత వాతావరణంలో చర్చించారు. తదనంతరం విద్యార్థుల తల్లులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటల పోటీలు నిర్వహించారు.

ఘనంగా మల్లికార్జున్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి


పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

మండలంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బాల్కొండ యువ నాయకులు డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షులు కట్ట సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో మల్లికార్జున్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని మండల కేంద్రంలోని గాంధీ నగర్‌లో పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కట్ట సంజీవ్ కుమార్ మాట్లాడుతూ మండల ప్రజల, బీజేపీ పార్టీ శ్రేణుల తరఫున మల్లికార్జున్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రేంజర్ల గంగాధర్, చింత ప్రవీణ్, చింత హన్మంత్, పలారం యాదగిరి, కొత్తపల్లి అరుణ్, కొత్వాల్ క్రాంతి, అన్నం శివ కుమార్, గాండ్ల శ్రీనివాస్, పెంట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలపైన
నేడు కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా

- ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ. 18వేలు అమలు చేయాలి
- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న నూర్జహాన్

ఆశ వర్కర్ల సమస్యల పైన సోమవారం చలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని, ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం 18వేలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఆదివారం సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. ఆశ వర్కర్ల కు పారితోషకాలు 18 వేల రూపాయలను పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని సమస్యల పైన హైదరాబాద్‌లో కమిషనర్ కార్యాలయం వద్ద కోటీలో ధర్నా ఉంటుందన్నారు. ఈ ధర్నాకు నిజామాబాద్ జిల్లా నుండి ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున తరలి వెళుతున్నారని చెప్పారు.ఆశ వర్కర్లు గిరిజన ప్రాంతంలో గ32 సంవత్సరాలుగా మైదాన ప్రాంతంలో 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని అన్నారు.రిజిస్టర్స్ రాయడం సర్వేలు చేయడం, ఆన్లైన్ పని, బీపీ షుగర్ థైరాయిడ్ తదితర అనేక రకాల జబ్బులను గుర్తిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారని అన్నారు. గర్భిణులు, బాలింతలు చిన్నపిల్లలకు ఇతర ప్రజలకు సేవలు అందిస్తు న్నారని తెలిఆపరు. ఆశ వర్కర్లకు పని భారం విపరీతంగా పెరిగిం దని౹ పారితోషకాలు లేని అనేక పనులు ప్రభుత్వం ఆశలతో చేయిస్తున్నదని అన్నారు. కేవలం 9750 పారితోషకాలు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. అదనపు పనులు ఆశలతో చేయించకూడదని, టీబీ లెప్రసీ కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి, లేప్రెసి సర్వేలో వస్తున్న ఇబ్బందులు పరిష్కరించాలి వాలంటీర్లను ఏర్పాటు చేయాలి ఆశాలకు పని భారాన్ని తగ్గించాలని అన్నారు. జాబ్ చాట్ ను విడుదల చేయాలి 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పీఆర్సి ఏరియాస్ వెంటనే చెల్లించాలన్నారు. కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16 నెలల బకాయి డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని, 32 రకాల రిజిస్టర్లను ప్రభుత్వమే ప్రింట్ చేయించి వీరికి ఉచితంగా అందించాలని తెలిపారు. యూనిఫామ్స్ , ప్రసూతి సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పిఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఆశా వర్కర్లందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రేణుక, రాధ, తదితరులు పాల్గొన్నారు.

సంచార జాతుల అభివృద్ధి బోర్డు ఏర్పాటుపై హర్షం

నవతెలంగాణ-నవీపేట్



కేంద్ర ప్రభుత్వం దేశంలోని సంచార జాతుల అభివృద్ధి కొరకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయడాన్ని సంచార జాతుల అభివృద్ధి మండలి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు జాదవ శరత్ ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానంతరం 75 సంవత్సరాలుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న సంచార జాతుల ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయడాన్ని స్వాగతించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ లోని 40 కి పైగా సంచార జాతుల ప్రజలకు విద్య, ఉపాధి, ఆరోగ్యం మరియు నివాస సౌకర్యాలను కల్పించేందుకు సీడ్ పథకం ద్వారా అభివృద్ధికి అవకాశాలున్నాయని అన్నారు. డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ డిఎన్టి కులాలకు త్వరితగతిన ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, తెలంగాణలో కొత్త సంచార కులాలను బోర్డు జాబితాలో చేర్చాలని కోరారు. సంచార జాతులకు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వలే ప్రత్యేక కమిషన్ సైతం ఏర్పాటు చేసి సామాజిక న్యాయం కల్పించాలని కోరారు.

గుడిసెలను తొలగించి భూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోవర్ధన్


తొలగించిన గుడిసెలు పరిశీలిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

పేదల గుడిసెలను తొలగించి భూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్య తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్యాల గోవర్ధన్ అన్నారు. నిజామాబాద్ అర్బన్‌లోని దక్షిణ మండల పరిధిలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను అక్రమంగా తొలగించి, భూ కబ్జాదారు లు అక్రమంగా నిర్మించుకుంటున్న ప్రహరీ గోడలను, స్థలాలను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ నిజామాబాద్ దక్షిణ మండల పరిధిలో సర్వేనెంబర్ 335, లో గల 25 గుంటల ప్రభుత్వ భూమిలో నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే, రాజకీయ పార్టీ అండదండలతో వ్యాపారస్తులు, భూ కబ్జాదారులు, గుండాలను పురమాయించి భయభ్రాంతులకు గురిచేసి వారిని అక్కడి నుండి నెట్టివేశారని అన్నారు. కోట్లాది విలువైన భూమిని అక్రమంగా కాజేయాలని చూస్తున్నారని అన్నారు. ఇళ్ల స్థలాల పోరాట పేదలకి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని అన్నారు. గతంలో ఇక్కడ గుడిసెలు వేసుకున్న వారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, జీవో నెంబర్ 58 క్రింద నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నారని, ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు పట్టాలు ఇవ్వక పోవడం వల్లనే, భూ మాఫియా కన్ను పేదల ఇండ్ల స్థలాల పై పడిందని అన్నారు. పట్టాలు ఇవ్వకుండా అధికారులు కబ్జాదారులకే కొమ్ముకాస్తున్నారని అన్నారు. భూ కబ్జాదారులు ఇది ప్రభుత్వ భూమి కాదని, పట్టా భూమి అంటూ ప్రభుత్వ భూమిలో అక్రమంగా ప్రహరీ గోడలు నిర్మించుకుని కబ్జాలకు పాల్పడుతున్న వాటిని తొలగించడం లేదని అన్నారు. అక్రమంగా నిర్మించిన ప్రహరి గోడలను తొలగించి నిరుపేదలకు ఇండ్ల స్థలాలుగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు, లేకపోతే ఆందోళన తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు బెజుగం సుజాత, కటారి రాములు, నల్వాల నరసయ్య, ధ్యారంగుల కృష్ణ, షేక్ అబ్దుల్, నాయకులు లావణ్య సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్యాల గోవర్ధన్

ప్రయాణికులు మరో రోడ్డు మార్గాన వెళ్ళాలి

నవతెలంగాణ - ముప్కాల్

కొత్తపల్లి గ్రామ రోడ్డు మార్గాన ఉన్న స్మశాన వాటిక వద్ద రోడ్డు మరమ్మతుల పనులు జరుగుతుండడంతో ఈ రోడ్డు మార్గం ద్వారా వెళ్లే నాగంపేట్, రెంజర్ల, వెంచిర్యాల గ్రామాలకు చెందిన వాహనదారులు, ప్రయాణికులు మరో రోడ్డు మార్గాన వెళ్లాలని కొత్తపల్లి సర్పంచ్ మారెల్లి విష్ణు ఆదివారం తెలిపారు. రెండు రోజుల పాటు ఈ రోడ్డు పనులు కొనసాగుతాయని తెలిపారు. అందుకు వాహనదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు..

మంత్రి ప్రశాంత్ రెడ్డికి మా పూర్తి మద్దతు

- బట్టాపూర్ దూదేకుల సంఘం ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-విలేకరులు


తీర్మానం చేసిన దూదేకుల సంఘం సభ్యులు

ఏర్గట్ల: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మా పూర్తి మద్దతు మంత్రి ప్రశాంత్ రెడ్డికే అని బట్టాపూర్ దూదేకుల సంఘం సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మంత్రి ప్రశాంత్ రెడ్డికే తమ సంఘ సభ్యుల ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆదివారం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


తీర్మానం కాపీ అందజేస్తున్న గుండ్ల సంఘం సభ్యులు

బాల్కొండ: మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన గంగపుత్ర గుండ్ల సంఘం నుంచి 42 కుటుంబాలు మంత్రి ప్రశాంత్ రెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. బాల్కొండ నియోజవర్గంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను ఆకర్షితులై రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభివృద్ధి వైపు మా ఓటు అంటూ గంగపుత్ర గుండ్ల సంఘం 42 కుటుంబాలు ఆదివారం బిఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ గౌడ్ కు తీర్మానం పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ప్రశాంత్ రెడ్డి చేసిన అభివృద్ధిని మర వకుండా మళ్లీ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించేందుకు పూర్తిమద్ధతు పలుకుతామని తెలిపారు.

పసుపుబోర్డు శంకుస్థాపన ప్రకటనను స్వాగతిస్తున్నాం

- ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య

నవతెలంగాణ-మాక్లూర్



మాట్లాడుతున్న వేల్పూర్ భూమయ్య

ఆర్మూర్ లో పసుపు బోర్డు ప్రయత్నాలు జరుగుతున్నాయని నెల రోజుల్లో ప్రధాని మోదీ, హెూం శాఖ మంత్రి, అమిత్ షా, చేతుల మీదుగా శంకుస్థాపన చేయిస్తానని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ప్రకటించడానికి మా అఖిల భారత రైతు కూలీ సంఘం.(ఏఐకేఎంఎస్) స్వాగతిస్తుందని జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అన్నారు. ఆదివారం మండలంలోని బోర్గాం (కె) గ్రామంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ గత పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నన్ను ఎంపీగా గెలిపిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డును ఆర్మూర్ లో ఏర్పాటు చేయిస్తానని, ఈ ప్రాంత రైతులకు బాండ్ పేపర్ రాసి ఇచ్చిన ఎంపి అరవింద్ ఇప్పటికీ హామీ నిలబెటుకోక రైతులను మోసం చేశారని భూమయ్య అన్నారు. మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్నందున మరొకసారి రైతులను నమ్మబలికేందుకు ఇది కుట్రపూరిత వాగ్దానం తప్ప మరొకటి కాదాని రైతులు అనుమాన పడుతున్నారని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే పసుపు బోర్డు, పసుపు శుద్ధి కర్మాగారం ఏర్పాటుకు జీవో విడుదల చేసి రైతుల వద్దకు రావాలని హితవు పలికారు. ఇప్పటికైనా పసుపు బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వము ముందుకు వస్తే రైతులు సంతోషిస్తారని, ఆదరిస్తారని లేనట్లయితే ఐక్య ఉద్యమాలతో తగిన బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు తడకల కృష్ణ గౌడ్, సహాయ కార్యదర్శి బన్సీ, జిల్లా నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే మంత్రిని గెలిపిస్తాయి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం

నవతెలంగాణ-ఏర్గట్ల


మాట్లాడుతున్న మండలాధ్యక్షులు పూర్ణానందం

మంత్రి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలే మంత్రి ప్రశాంత్ రెడ్డిని గెలిపిస్తాయని, మళ్ళీ మంత్రి వేములకే జనం నీరాజనాలు అందిస్తారని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం అన్నారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం ఆదివారం ముఖ్య కార్యకర్తల, నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగినప్పటి నుండి ఇప్పటి వరకు మంత్రి వేముల ఏర్గట్ల మండలానికి 2 కోట్ల 72 లక్షల 37 వేల రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో పేద ప్రజలకు అందించారని అన్నారు. ఇందులో ఏర్గట్ల గ్రామానికి 195 మంది లబ్దిదారులకు గాను 93 లక్షల 51 వేలు,తాళ్ళ రాంపూర్ గ్రామానికి 92 మందికి 50 లక్షల 86 వేలు, గుమ్మిర్యాల్,నాగేంద్ర నగర్ గ్రామాలకు 38 మందికి 18 లక్షల 16 వేలు,దోంచందలో 56 మంది లబ్దిదారులకు 31 లక్షల 53 వేలు,తడపాకల్ గ్రామానికి 45 మందికి 19 లక్షల 33 వేలు,బట్టాపూర్ లో 58 మందికి గాను 28 లక్షల 80 వేలు,తొర్తి లో 63 మంది లబ్దిదారులకు 34 లక్షల 18 వేలు అందించినట్లు తెలిపారు. 2014 కు ముందు గత ప్రభుత్వంలో ప్రజలకు అరకొర నిధులు కేటాయించి ధనాన్ని వారి ప్రలోభాలకు వాడుకునే వారని అన్నారు.ఆ సమయంలో వైద్యానికి డబ్బులు లేక అప్పో సొప్పో చేసి వైద్యం చేయించుకునే వారని తెలిపారు.మంత్రి కోట్ల రూపాయలు మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాడని, ప్రశాంత్ రెడ్డిని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని, ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్,బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు జక్కు గంగాధర్,కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజిరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్లు,నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నిషేధం నామ మాత్రమే

- గుట్టుచప్పుడు కాకుండా గుట్కా అమ్మకాలు
- పట్టింపులేని అధికారులు

నవతెలంగాణ-ఆర్మూర్



ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే గుట్కా వంటి వాటిని నిషేధించిన అవి మార్కెట్లో విరివిగా దొరుకుతూనే ఉన్నాయి. ఇవి అత్యధికంగా మహారాష్ట్ర, హైదరాబాద్ నుంచే సరఫరా అవుతున్నాయి. వీటిని ప్రధానంగా పాన్ కోకాలకు సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలోని వ్యాపారులు గుట్కా ఉత్పత్తులను అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయినా అధికార యంత్రాంగం మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడం కోసం ప్రభుత్వం గుట్కాలపై నిషేధం విధించినప్పటికీ గ్రామాల్లోని కొన్ని కిరాణం షాపుల్లో గుట్టు చప్పుడు కాకుండా యథేచ్ఛగా గుట్కాలను విక్రయిస్తున్నారు. కొన్ని గ్రామాలలో మహిళలు సైతం గుట్కాలకు బానిసలవుతున్నారు. ఇదే అదనుగా భావించిన గుట్కా సిండికేట్ వ్యాపారులు మూడు గుట్కాలు ఆరు అంబర్లు అన్న చందాన అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.. కలేజా, అంబర్ గుట్కాలు, అంబర్లు ఇదేచ్ఛగా అమ్ముతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు అంటున్నారు.ఆర్మూర్ పట్టణంలో మామిడిపల్లి చౌరస్తా, పెర్కిట్ తదితర ప్రాంతాలలో గుట్కా సరఫరా అవుతుంది. మారుమూల గ్రామాలలో సైతం గుట్కాలు అమ్ముతున్నారు. హెూల్ సేల్ దుకాణాల నుంచి అన్ని గ్రామాల్లోని దుకాణాల్లో గుట్కా, అంబర్ సరఫరా అవుతున్నాయి. ప్రధానంగా పాన్ షాపుల్లో యథేచ్ఛగా గుట్కాలు అమ్ముతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వాటిపై దాడులు చేస్తున్న ఇంకా విరివిగా దొరుకుతూనే ఉన్నాయి. పిల్లలు మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రాణాంతకమైన గుట్కా అంబర్ ల నివారణ పై అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సరఫరా చేస్తున్న వారిపై దాడులు చేసి పూర్తి స్థాయిలో అరికట్టాలని పట్టణం ప్రజలు కోరుతున్నారు.

నిషేధంపై ప్రచారం శూన్యం.,

ప్రభుత్వం నిషేధించిన పొగాకు ఉత్పత్తులను అరికట్టడంతో సంబంధిత అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. దీని గురించి ప్రచారం లేకుండా పోయింది. ప్రజలకు అవగాహన కలిగేలా ప్రచారం చేయకపోవడంతో విచ్చలవిడిగా అమ్మకాలు సాగుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

గుట్కా విక్రయాలను అడ్డుకోవాలి..



ప్రభుత్వం నిషేధించినప్పటికీ మార్కెట్లో విచ్చలవిడిగా గుట్కా కైని అంబర్ విక్రయిస్తున్నారు. పాన్ షాప్‌లు, హెూల్ సేల్ దుకాణాలలో భారీ మొత్తంలో గుట్కా విక్రయిస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకొని గుట్కా విక్రయాలను అడ్డుకోవాలి.

.... ఎస్ జగన్, మామిడిపల్లి.

గుట్కాలు నమలడం మానుకోవాలి



గుట్కాలద్వారా ప్రాణాంతక క్యాన్సర్ గుండె జబ్బులు నోటి క్యాన్సర్ వంటి పెద్ద రోగాల బారిన పడే ప్రమాదం లేకపోలేదు, యువకులు గుట్కాలు నమలడం మానుకోవాలి ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి.

డాక్టర్ వసంత కుమారి
వైద్యురాలు-ఆర్మూర్.

బోధన్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా దరఖాస్తు

నవతెలంగాణ-బోధన్ టౌన్

బోధన్ ఎమ్మెల్యే స్థానానికి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి హైదరాబాద్‌లోని డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భవన్‌లో ఆదివారం దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కరణ్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు మనోహర్, సరిన్, ఇంద్రకరణ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే షకీల్ విజయం తథ్యం

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్‌లో ఎమ్మెల్యే షకీల్ విజయం తథ్యమని బీఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎన్నారై బాబా తెలిపారు. ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బోగస్ ఓట్లపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బోధన్ ఎమ్మెల్యే షకీల్ భారీ మెజారిటీతో గెలుస్తారని పేర్కొన్నారు.